# శ్వాస వ్యవస్థ

## జంతువుల్లో శ్వాసవ్యవస్థ

1. పరిసరాల నుంచి ఆక్సిజన్‌ను గ్రహించి శరీరంలోని అన్ని ఇతర కణాలకు అందజేయడానికి, కణాల్లో ఉత్పత్తి అయిన కార్బన్ డయాక్సైడ్‌ను బయటకు పంపడానికి తోడ్పడే అవయవ వ్యవస్థ?

జ. శ్వాస వ్యవస్థ

2. భూచర జీవులు ఆక్సిజన్‌ను దేని నుంచి తీసుకుంటాయి?

జ. గాలి

3. ఏకకణ జీవులు ఆక్సిజన్‌ను దేని నుంచి తీసుకుంటాయి?

జ. నీరు

4. ఊపిరితిత్తుల్లో జరిగే శ్వాసక్రియను ఏమంటారు?

జ. పుపుస శ్వాసక్రియ

5. మొప్పల ద్వారా జరిగే శ్వాసక్రియ?

జ. జల శ్వాసక్రియ

6. చర్మం ద్వారా జరిగే శ్వాసక్రియ?

జ. చర్మశ్వాసక్రియ

7. వాయునాళాల ద్వారా జరిగే శ్వాసక్రియ?

జ. వాయునాళ శ్వాసక్రియ

8. శ్వాసేంద్రియాలు, రక్తం మధ్య జరిగే వాయువుల మార్పిడి?

జ. బాహ్యశ్వాసక్రియ

9. రక్తం, కణజాలాల మధ్య జరిగే వాయువుల మార్పిడి?

జ. అంతర శ్వాసక్రియ

10. అమీబాలో శ్వాసక్రియ ఏ పద్ధతి ద్వారా జరుగుతుంది?

జ. విసరణ

11. చర్మ శ్వాసక్రియ వేటిలో జరుగుతుంది?

జ. వానపాము, జలగ, కప్ప

12. చర్మం ద్వితీయ లేదా అనుబంధ శ్వాసేంద్రియంగా ఉన్న జంతువు?

జ. కప్ప

13. వానపాములో హీమోగ్లోబిన్, రక్తంలోని ఏ ద్రవంలో ఉంటుంది?

జ. ప్లాస్మా

14. వానపాము శరీరంలో శరీర కుడ్యానికి, ఆహార నాళానికి మధ్య ఉండే ప్రదేశాన్ని ఏమంటారు?

జ. శరీర కుహరం

15. శరీర కుహరం వేటితో నిండి ఉంటుంది?

జ. శరీర కుహర ద్రవం

16. వానపాములో శరీరకుహర ద్రవం వేటి ద్వారా బయటకు తెరచుకుంటుంది?

జ. పృష్ఠ రంధ్రాలు

17. కప్ప తీసుకునే మొత్తం ఆక్సిజన్ పరిమాణంలో ఎన్నవ వంతు చర్మం ద్వారా తీసుకుంటుంది?

జ. 3వ వంతు

18. కీటకాల శరీరంపై దృఢంగా, దళసరిగా, ఉండే ప్రవేశ శక్యం గాని తొడుగు?

జ. అవభాసిని

19. కీటకాల్లో బాహ్య అస్థి పంజరంగా పనిచేసే నిర్మాణం?

జ. అవభాసిని

20. శ్వాసక్రియ కోసం కీటకాలు ఏర్పరచుకున్న ప్రత్యేక వ్యవస్థ?

జ. వాయునాళ వ్యవస్థ

21. వాయునాళ వ్యవస్థ ఏ అవయవాల ద్వారా జరగుతుంది?

జ. వాయునాళాలు

22. వాయునాళాలు బయటకు వేటి ద్వారా తెరచుకుంటాయి?

జ. శ్వాసరంధ్రాలు

23. బొద్దింకలో శ్వాస రంధ్రాల సంఖ్య?

జ. పది జతలు

24. బొద్దింకలో శ్వాస రంధ్రం దేనిలోకి తెరచుకుంటుంది?

జ. ఏట్రియం అనే కుహరంలోకి

25. బొద్దింకలో గాలి వాయు నాళాల్లోకి ప్రవేశించడానికి, వాటి నుంచి బయటకు రావడానికి అవసరమైన కదలికలు చేసే నిర్మాణం?

జ. శరీర కుడ్యం

26. బొద్దింక ఉదర పరిమాణం ఏ దశలో పెరుగుతుంది?

జ. ఉచ్ఛ్వాస దశలో

27. జల శ్వాసక్రియ వేటిలో జరుగుతుంది?

జ. చేపలు, కొన్ని పీతలు, కప్ప టాడ్‌పోల్ లార్వా

28. జలశ్వాస క్రియలో వాయువుల మార్పిడి వేటి ద్వారా జరుగుతుంది?

జ. రక్త కేశనాళాలు, పలుచటి కుడ్యాల ద్వారా

29. గ్రసని పార్శ్వభాగంలో ఉండే సంచుల్లాంటి లేదా కోష్ఠాల లాంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. మొప్పకోష్ఠాలు లేదా జల శ్వాస కోష్ఠాలు

30. మొప్ప కోష్ఠాలు వేటి ద్వారా గ్రసనిలోకి తెరచుకుంటాయి?

జ. అంతర జలశ్వాస రంధ్రాలు

31. మొప్ప కోష్ఠాలు వేటి ద్వారా బయటకు తెరచుకుంటాయి?

జ. బాహ్య జల శ్వాస రంధ్రాలు

32. మొప్ప కోష్ఠం లోపలి తలాన్ని ఆవరించి, ముడతలుగా ఏర్పడిన నిర్మాణాన్ని ఏమంటారు?

జ. మొప్ప పటలికలు

33. శ్వాసక్రియలో చేపలో నీరు ప్రవహించే మార్గం?

జ. బయటి నీరు → నోరు → ఆస్య కుహరం → గ్రసని, అంతర జల శ్వాస రంధ్రం → మొప్ప కోష్ఠం → బాహ్య జలశ్వాస రంధ్రం → బయటకు

34. ఉపరికుల ఉన్న జీవి?

జ. టీలియాస్ట్ లేదా అస్థి చేపలు

35. శరీరం బయట బాహ్యజల శ్వాస రంధ్రాలున్న చేపలు?

జ. ఇలస్మోబ్రాంక్ లేదా మృదులాస్థి చేపలు

36. టాడ్‌పోల్ లార్వాలో శ్వాసక్రియా పద్ధతి?

జ. జల శ్వాసక్రియ

37. సాలమాండర్‌లో శ్వాసావయవం?

జ. చర్మం

38. కప్ప, వానపాముల చర్మంను తడిగా ఉంచడానికి తోడ్పడే గ్రంథులు?

జ. శ్లేష్మ గ్రంథులు

39. చర్మం ఒక్కటే శ్వాసేంద్రియంగా ఉన్న జీవి?

జ. వానపాము

## మానవుని శ్వాసవ్యవస్థ

40. మానవుని శ్వాస వ్యవస్థలోని భాగాలు?

జ. నాశిక రంధ్రాలు, నాశికా కుహరాలు, అంతర నాసికా రంధ్రాలు, గ్రసని, స్వరపేటిక, వాయునాళం, శ్వాసనాళాలు, శ్వాస నాళికలు, ఊపిరితిత్తులు

41. రెండు నాశికా రంధ్రాలు దేనిలోకి తెరచుకుంటాయి?

జ. నాశికా కుహరంలోకి

42. ప్రతి నాశికా రంధ్రానికి, వెనుక గొట్టంలా ఉండే భాగం?

జ. నాశికా కుహరం

43. అస్య కుహరాన్ని, నాశికా కుహరాన్ని వేరు చేస్తూ ఉండే అస్థి ఫలకాన్ని ఏమంటారు?

జ. అంగిలి

44. నాశిక కుహరాలను ఆవరించి ఉండే పొరను ఏమంటారు?

జ. శ్లేష్మస్తరం

SAKSHI

45. నాశికా కుహరాలు వేటి ద్వారా గ్రసనిలోకి తెరచుకుంటాయి?

జ. అంతరనాశికా రంధ్రాలు

46. ఆహార, శ్వాసమార్గాల కూడలి?

జ. గ్రసని

47. గ్రసని దేని ద్వారా స్వరపేటికలోకి తెరచుకుంటుంది?

జ. కంఠ బిలం

48. కంఠబిలం మీద మృదులాస్థితో ఏర్పడిన మూతలాంటి నిర్మాణం?

జ. కొండనాలుక (లేదా) ఉపజిహ్వక

49. ఆహారం స్వరపేటికలోకి పోకుండా అడ్డుకునేది?

జ. కొండనాలుక

50. స్వరపేటికకు మరో పేరు?

జ. శబ్దపేటిక

51. వాయునాళం మొదటి భాగాన్నేమంటారు?

జ. శబ్దపేటిక

52. శ్వాసవ్యవస్థ ఏ దశలో స్వరతంత్రులు ప్రకంపించి, శబ్దాలను ఉత్పత్తి చేస్తాయి?

జ. నిచ్ఛ్వాసంలో

53. వాయునాళానికి మరో పేరు?

జ. గాలి గొట్టం

54. వాయునాళం గోడలో, మృదులాస్థితో తయారైన ఉంగరాల ఆకారం?

జ. 'C' ఆకారం

55. వాయునాళం విభజన చెందగా ఏర్పడిన వాటిని ఏమంటారు?

జ. శ్వాసనాళాలు

56. శ్వాసనాళాలు ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి, అతి చిన్న శాఖలుగా విభజన చెంది ఏర్పడేవి?

జ. శ్వాసనాళికలు

SAKSHI

57. ఉరఃకుహరంలో ఉన్న ఊపిరితిత్తుల సంఖ్య?

జ. ఒక జత

58. ఊపిరితిత్తులను ఆవరించి ఉండే రెండు త్వచాలనేమంటారు?

జ. ప్లూరా

59. కుడి, ఎడమ ఊపిరితిత్తుల్లో పెద్దది?

జ. కుడి ఊపిరితిత్తి

60. కుడి ఊపిరితిత్తిలో ఉండే తమ్మెల సంఖ్య?

జ. 3

61. ఎడమ ఊపిరితిత్తులో ఉండే తమ్మెల సంఖ్య?

జ. 2

62. ఊపిరితిత్తుల్లో ఉండే చిన్న గదుల్లాంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. వాయుగోణులు లేదా వాయు కోశాలు

63. ఊపిరితిత్తుల నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణాలు అని వేటినంటారు?

జ. వాయుగోణులు

64. ఊపిరితిత్తుల్లో వాయువుల మార్పిడి ఎక్కడ జరుగుతుంది?

జ. వాయుగోణులు

65. ఆమ్లజని రహిత రక్తాన్ని గుండె నుంచి ఊపిరితిత్తులకు తీసుకువచ్చే రక్తనాళం?

జ. పుపుస ధమని

66. ఊపిరితిత్తి నుంచి రక్తాన్ని హృదయానికి తీసుకుపోయే రక్తనాళం?

జ. పుపుస సిర

67. పురుషుల శ్వాసవ్యవస్థ కదలికల్లో ప్రముఖ పాత్ర వహించేది?

జ. ఉదర వితానం

68. స్త్రీల శ్వాస వ్యవస్థ కదలికల్లో ప్రముఖ పాత్ర వహించేది?

జ. ప్రక్కటెముకలు

69. కంఠబిలం మీద మూతలా పనిచేసే నిర్మాణం?

జ. ఉపజిహ్వాక

70. అప్పుడే జన్మించిన శిశువులో నిమిషానికి శ్వాసక్రియా రేటు?

జ. 32 సార్లు

71. 5 సంవత్సరాల బాలుడిలో నిమిషానికి శ్వాసక్రియా రేటు?

జ. 26 సార్లు

72. 25 సంవత్సరాల పురుషుడిలో నిమిషానికి శ్వాసక్రియా రేటు?

జ. 15 సార్లు

73. 50 సంవత్సరాల వృద్ధుల్లో నిమిషానికి శ్వాసక్రియా రేటు?

జ. 18 సార్లు

SAKSHI